PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 117 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 24 ఏప్రిల్ 2026


### రైతులను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం



3లో

### నాగారం రైతు వేదికలో ఘనంగా అంగన్వాడి ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే



3లో



- కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దు
- కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరి చర్యలు
- సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం
- మంత్రుల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపు
- వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు
- సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి

# ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు


**హైదరాబాద్,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు జరుపనుంది. కార్మికులు ఎలాంటి ఉద్రేకపూరిత చర్యలకు దిగొద్దని కేబినేట్ విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం తీర్పు పరిశీలించాక తదుపరిచర్యలు తీసుకోవాలని, న్యాయనిపుణులతో సంప్రదించాలని, సిబిఐ విచారణ కోసం ఒత్తిడి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో 50శాతం రిటైర్డ్ ఉద్యోగుల బకాయల చెల్లింపునకు ఉపయోగించాలని నిర్ణయించారు. వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగా చెల్లింపు చేయనున్నారు. సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాల వివరాలు మంత్రులు పొంగులేటి, ఉత్తమ్, వాకిటి శ్రీహరిలు వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో కీలకంగా చర్చ జరిగింది. సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని స్పష్టం చేసిన ఆయన.. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రుల కమిటీతో చర్చలకు రావాలని కార్మిక సంఘాలకు పిలుపు నిచ్చింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రుల బృందం కార్మిక సంఘాలతో భేటీ మిగతా2లో...

# బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

- మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం
- ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరగడం విశేషం
- నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ



**కోల్‌కతా,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో మిగతా2లో...



2లో

### ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- అదుపుతప్పి ముందున్న వాహనాలను ఢీకొన్న ట్రక్కు
- వాహనాలు ఢీకొనడంతో మంటలు
- చెలరేగి 11మంది సజీవ దహనం

### రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

- రాష్ట్రంలో తాజా రాజకీయాలపై వివరణ
- పార్టీ సంస్థాగత నిర్మాణంపైనా చర్చ
- నామినేటెడ్ పదవులు, బిసి కులగణనపై ప్రస్తావన



2లో

# పోలింగ్ ప్రశాంతం

● తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో రికార్డు స్థాయిలో ఓటింగ్ ● బెంగాల్‌లో ఘర్షణలు.. పోలింగ్ కేంద్రాల వద్ద ఉద్రిక్తం ● ఓటేసిన సినీతారలు, ప్రముఖులు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**తమిళనాడు, పశ్చిమ బెంగాల్(తొలివిడత) అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. గతంతో పోల్చితే పశ్చిమబెంగాల్‌లో 91.35 శాతం నమోదైనట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది. తమిళనాడులో 82.24శాతం పోలింగ్ నమోదైంది. చెన్నైలో 84.29 శాతం పోలింగ్ నమోదు కాగా బెంగాల్‌లోని దక్షిణ్ దినాజ్‌పూర్‌లో అత్యధికంగా 93.12శాతం పోలింగ్ నమోదైనట్టు మిగతా2లో...

# ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**గజ్వేల్,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిద్దిపేట జిల్లా ములుగు మండలం తునికి బొల్లారం టీజీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ లోని 'ఆజాద్ - సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్,ఇన్నోవేషన్ సెంటర్'లో 7,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన 'ది ఎక్స్ క్లూజివ్ లీన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఫర్ బేకర్ హ్యూస్'ను గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. అమెరికాకు చెందిన గ్లోబల్ ఎనర్జీ టెక్నాలజీ కంపెనీ 'బేకర్ హ్యూస్'...ఆయిల్ ఫీల్డ్ సర్వీసెస్/ ఎక్విప్ మెంట్(వోఎఫ్ సీఈ), ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ మిగతా2లో...

### హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లిసా గిల్

- అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు



2లో



### నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

- తిరిగి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం
- ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి


**హైదరాబాద్,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవుల సందడి మొదలైంది. పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం 23తో ప్రస్తుత విద్యా సంవత్సరం అధికారికంగా ముగిసింది. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి విరామం ప్రారంభం కానుంది. ప్రభుత్వ క్యాలెండర్ ప్రకారం, ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు సెలవులు కొనసాగుతాయి. దాదాపు 50 రోజుల సుదీర్ఘ విరామం మిగతా2లో...

### కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది..?

- హైకోర్టు తీర్పు పుణ్యం రేవంత్ రెడ్డిదే
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూన్యూస్):** కాళేశ్వరం అంశంలో హైకోర్టు తీర్పుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఊరట కలిగించింది హైకోర్టు కాదని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వమంటూ వ్యాఖ్యానించారు. గురువారంఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంపై అనేక ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్ములేకే తమపై విమర్శలు చేస్తున్నారని మిగతా2లో...



### వర్సిటీలు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి: గవర్నర్

**హైదరాబాద్,ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూన్యూస్):** విశ్వవిద్యాలయాలు కేవలం డిగ్రీలు అందించే కేంద్రాలుగా కాకుండా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సామర్థ్యం, పరిశోధన ఆధారిత వృద్ధిపై దృష్టి సారించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. గురువారం లోక్‌భవన్‌లో వర్సిటీల వీసీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపకులపతులు స్వయంగా తరగతులు బోధిస్తూ విద్యా నాయకత్వానికి ఆదర్శంగా నిలువాలని కోరారు. ప్రభుత్వం కోర్సుల రూపకల్పన, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి జాతీయ కార్యక్ర మాలపై దృష్టిసారించాలని తెలిపారు.ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. జాతీయ, మిగతా2లో...

### ఆర్టీసీ సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



2లో

# బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝల్మురి భయంకరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. టిఎంసి చొరబాటు దారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను పోత్సహిస్తోందని మోడీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోడీ కృష్ణానగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచ్చారు.. ఈ ర్యాలీలో మోడీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయా లి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝల్మురిని కూడా అందజేస్తారు. ఝల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝల్మురి తిన్నాను. కానీ ఆ ఝల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు. దీనికి అణచివేతదారులు, అవినీతిపరులే జవాబుదారీగా ఉంటారు. మా మంత్రం సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని మీకు తెలుసు. మే 4వ తేదీ తర్వాత పశ్చిమ బెంగాల్లో సుపరిపాలనకు కొత్త హామీ ప్రారంభం కానుందని అన్నారు. మతువా సమాజం, నమశ్రూద సమాజం, శరణార్థి కుటుంబాలు టిఎంసికి భయపడాల్సిన పనిలేదు. మీకు ఎవరు హానీ చేయలేరు. ఆశ్రయం, గౌరవం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ తాను అండగా నిలుస్తారని మోడీ హామీనిచ్చారు. బెంగాల్లో ఏర్పడే బిజెపి ప్రభుత్వం సిఎఎ కింద పౌరసత్వం మంజూరు చేసే పక్రియను వేగవంతం చేస్తోందని మోడీ అన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులతో నేడు మంత్రుల బృందం చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

కానుంది. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మీడియా సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. ఇకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల వేతనాల్లో 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాలని కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అలాగే, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కూడా నిర్ణయించినట్లు చెప్పారు. ఆర్టీసీ సమ్మెపై కేబినెట్లో సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. సమస్య పరిష్కారానికి ఐదుగురు మంత్రులతో కార్మిక సంఘాలతో చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. కార్మికులు క్షణికావేశానికి లోనుకావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, చర్చల ద్వారా పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అలాగే, రెవెన్యూ రిసోర్సెస్ కమిటీని ఏర్పాటు చేసినట్లు కూడా కేబినెట్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికులు తొందరపడొద్దని, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. కార్మికులు ప్రాణాలు తీసుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే, కార్మికులు సంయమనం పాటించాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. ప్రాణాలు తీసుకోవడం సరైంది కాదని, ఆర్టీసీ కార్మికుల పాత్ర రాష్ట్ర సాధనలో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని ఆయన కోరారు. అలాగే, కేబినెట్ సమావేశంలో కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపైనా కూడా చర్చ జరిగింది. ఈ కేసులో సిబిఐ విచారణకు ఒత్తిడి తేవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఇకపోతే గతంలో పదేండ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టింది. తెలంగాణ ఏర్పడే నాటికి ఒక్క రూపాయి కూడా బకాయి లేదు. రిటైర్మెంట్ ఏజ్ పెంచటంతో పాటు రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకపోవటంతో రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. రాష్ట్ర మంత్రివర్గం ఈ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులు ఆఫీసుల చుట్టూ, సచివాలయం చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా వెంటనే వారికి ఇచ్చే బకాయిల చెల్లింపులకు తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి రూ.6,200 కోట్లు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సినవి రూ.8 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వీటిని వెంటనే ఇవ్వలేని పరిస్థితి ఉన్నప్పటికీ వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలన్నీ అన్వేషించి, అవసరమైన నిధులు సర్దుబాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అవసరమైతే తమ జీతాలు, ప్రజా ప్రతినిధులకు ఇచ్చే జీతాల నుంచి 50 శాతం రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే సర్దుబాటు చేయాలని మంత్రులందరూ ఉదారంగా ముందుకువచ్చారు. రిసోర్స్ మొబిలైజేషన్ సబ్ కమిటీ వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాలు, బాధ్యులైన వారందరినీ పిలిచి చర్చలు జరపాలని, వీలైనంత తొందరగా ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వంద రోజుల్లోగా రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపు దిశగా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. పీఏసీఎస్ ఛైర్మన్లను రాబోయే రోజుల్లో నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేస్తాం. గచ్చిబౌలి స్టేడియాన్ని అభివృద్ధి చేసేందుకు టాటా సంస్థ అంగీకరించింది. ఈ స్టేడియంలోని 76 ఎకరాలను రూ.700 కోట్లతో అభివృద్ధి చేయనుందని తెలిపారు.

# కాళేశ్వరంపై సుప్రీం కోర్టులో అప్పీల్

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని టీజీ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే. కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు,



మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్కే జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో పలు నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదిక ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది.

# నేటినుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత, జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయి. సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు నిర్వహించేవారు, కానీ ఈసారి ఎండలు తీవ్రమవుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే సెలవులు ప్రకటించారు. విద్యా సంవత్సరం చివరి రోజైన గురువారంతో తరగతులు ముగియనుండటంతో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు , కేజీబీవీలలో 'తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం' నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి నివేదికలను అందజేయడమే కాకుండా.. వేసవి కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చర్చించారు. వరుస పరీక్షల ఒత్తిడి తర్వాత విద్యార్థులకు ఈ 50 రోజుల సెలవులు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే ఎండలు ఎక్కువగా ఉన్నందున, పిల్లలు బయట తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. మొత్తానికి సందడి, కేరింతల మధ్య పిల్లల వేసవి విడిది రేపటి నుంచే ప్రారంభం కాబోతోంది. అయితే ఆర్టీసీ సమ్మెతో గ్రామాలకు వెళ్లాలనుకున్న వారికి తీవ్రనిరాశ ఎదురయ్యింది. సమ్మెతో ఊళ్లకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. సమ్మె ముగిస్తేనే ఎక్కడికైనా వెళ్లడానికి అవకాశం ఉంటుంది.

# రాహుల్‌తో పిసిసి చీఫ్ భేటీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాహుల్‌కు టీపీసీసీ చీఫ్ వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలో తాజా రాజకీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. కాంగ్రెస్ ఆర్గనైజేషన్ కార్యక్రమాలు, డీసీసీ అధ్యక్షుల నియామకాలు, జిల్లా కమిటీలు, మండల కమిటీల నియామకాలను రాహుల్‌కు వివరించారు. తెలంగాణలో కులగణన సమాచారాన్ని ప్రకటించినట్లు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ రిజర్లేషన్లనూ జోడించాలని రాహుల్‌కు విజ్ఞప్తి చేశారు. రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరారు. ఈ విజ్ఞప్తులకు రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధి బృందం నేడు ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసింది. ఈ బృందంలో రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సీనియర్ నేత వి. హనుమంతరావు కూడా ఉన్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరుపై ఈ సందర్భంగా కీలక చర్చలు జరిగాయి. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు ప్రజల్లోకి ఏ మేరకు వెళ్తున్నాయనే అంశంపై రాహుల్ ఆరా తీసినట్టు సమాచారం. ముఖ్యంగా సంస్థాగత వ్యవహారాలు, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే దిశగా మహేష్ కుమార్ గౌడ్ రాహుల్‌కు వివరణ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ భేటీలో బీసీ జనగణన ప్రధానాంశంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. 'బీసీ గణన చేస్తామని ప్రధాని మోదీ చెప్పారు, కానీ అది క్షేత్రస్థాయిలో అమలు కావాలి' అని రాహుల్ పేర్కొన్నట్టు సమాచారం. బీసీ మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌ను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. తెలంగాణలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తీపి కబురు అందిస్తూ మహేష్ కుమార్ గౌడ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులను మే నెలలోగా భర్తీ చేస్తామని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయిందని, త్వరలోనే తుది నిర్ణయం వెలువడుతుందని తెలిపారు. రాహుల్ గాంధీతో భేటీ అత్యంత సంతృప్తికరంగా సాగిందని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడానికి రాహుల్ కొన్ని సూచనలు చేశారని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

# ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**లక్నో,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఒక ట్రక్కు అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టడంతో 11 మంది సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లసోడా ప్రాంతం వైపు వెళుతున్న ఓ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అది అదుపుతప్పి ముందువెళుతున్న కారును, కంటైనర్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో కంటైనర్ దానిముందు ప్రయాణికులతో వెళుతున్న ఓ బొలేరును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. దీంతో బొలేరోలోని 11 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకొని సజీవదహనం అయ్యారు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చి.. డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని, ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తును కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

# పోలింగ్ ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. సాయంత్రం 6గంటలతో పోలింగ్ సమయం ముగియగా.. అప్పటికే క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అనుమతించారు.తమిళనాడులో 234 స్థానాలకు, పశ్చిమ బెంగాల్‌లో తొలివిడతలో భాగంగా 152 స్థానాలకు పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఉదయం 7గంటలకే పోలింగ్ ప్రారంభమైనప్పటికీ ఓటర్లు ఎండను సైతం లెక్క చేయకుండా భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొలి గంటల్లోనే పలువురు ప్రముఖులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తన కుటుంబసభ్యులతో వచ్చి ఓటు వేశారు. సినీతారలు, ప్రముఖ రాజకీయ నాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్, టీవీకే అధినేత విజయ్ తదితరులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. **పశ్చిమబెంగాల్‌లో అక్కడక్కడ ఉద్రిక్తతలు** పశ్చిమ బెంగాల్‌లోని పలు జిల్లాల్లో ఉద్రిక్తత, అశాంతి నెలకొన్నట్టు వార్తలు వచ్చాయి. ముర్షిదాబాద్‌లో టీఎంసీ కార్యకర్తలకు, ఏయూజేపీ వ్యవస్థాపకుడు హుమాయున్ కబీర్‌కు మధ్య ఘర్షణ జరిగింది.సిలిగురిలో టీఎంసీ, బీజేపీ కార్య కర్తల మధ్య వేర్వేరు ఘర్ష ణలు జరిగినట్టు సమా చారం. కుమార్ గంజ్‌లో తన పోలింగ్ ఏజెంట్లను పలు బూత్‌ల నుంచి తొల గించారని బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్ ఆరోపిం చారు.తనపై దాడి జరిగిం దనీ ఆయన పేర్కొన్నారు.

# హైకోర్టు తొలి మహిళా సిజెగా జస్టిస్ లిసా గిల్

**అమరావతి,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా నియమితులైన జస్టిస్ లిసా గిల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ చరిత్రాత్మక మైలురాయి.. ఉన్నత న్యాయవ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే దిశగా కీలక ముందడుగును సూచిస్తోందని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగ సంబంధిత విభిన్న కేసులను సమర్థంగా నిర్వహిస్తూ.. విశిష్టమైన, ఆదర్శప్రాయమైన న్యాయవృత్తిని నిర్మించుకున్నారని తెలిపారు. న్యాయం పట్ల నిబద్ధతతో గౌరవాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. జస్టిస్ లిసా గిల్ పదవీకాలం విజయవంతంగా, స్ఫూర్తిదాయకంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ లిసా గిల్ నియమితులైన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నియామకానికి ఆమోదముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ బుధవారం నోటిఫికేషన్ జారీచేసింది. సీజేగా జస్టిస్ లిసా గిల్ నియామకం ఈ నెల 25 నుంచి అమల్లోకి వస్తుందని అందులో పేర్కొంది. హైకోర్టు ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఈ నెల 24న పదవీ విరమణ చేయనున్నారు.

# ఆర్టీసీ సమ్మెకు ప్రభుత్వానిదే బాధ్యత

**హైదరాబాద్,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కార్మికుల పక్షాన ఉంటానని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ ఇద్దరే అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెపై ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం అసలు సమస్యలు పక్కన పెట్టి కేబినెట్ అంటూ కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. పీఆర్సీ మీద అప్పుడు కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తుచేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా బీజేపీ పార్టీ కార్యకర్తలు వారికి మద్దతుగా ఉంటారని తెలిపారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని.. లేదంటే బీజేపీ తరుపున ఆందోళనలో పాల్గొంటామని అన్నారు. రేపు(శుక్రవారం) ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

# కెసిఆర్ కుటుంబంపై చర్యలు తీసుకునే దమ్మేది..?

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. రెండేళ్లు ఫామ్‌హౌస్‌లో పడుకుని ఇప్పుడు మళ్లీ కేసీఆర్ మోటార్లకు మీటర్లు అంటున్నారని కేంద్ర మంత్రి సెటైర్ విసిరారు. పదేళ్ల నుంచి అదే పాట పడుతున్న కేసీఆర్ ఒక్కరోజూ దాన్ని నిరూపించలేకపోయారని విమర్శించారు. మైక్ దొరికితే ఆయనంత మేధావి ఎవరూ లేరని కేసీఆర్ అనుకుంటారన్నారు. ఆర్టీసీ కార్మికులకు రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి న్యా యం చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క జీవోతో వాళ్ల సమస్యలు పరిష్కారం అయ్యేవని.. కానీ ఆర్టీసీ కార్మికులను రేవంత్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్

(మొదటి పేజీ తరువాయి)

(ఐఈటీ), టెక్నాలజీ / డిజిటల్ సొల్యూషన్స్ తదితర రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. తాజాగా ప్రారంభమైన ఈ యూనిట్ లో బేకర్ హ్యూస్.... ఇండస్ట్రియల్ / ఎనర్జీ టెక్నాలజీ విభాగానికి అవసరమైన హై ప్రెసిషన్ ఉత్పత్తులు తయారవుతాయి.కొత్తగా 230 హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ కి ఉపాధి లభిస్తుంది. తయారీ రంగంలో 'మేడ్ ఇన్ తెలంగాణ' మరింత విశ్వవ్యాప్తం అవుతుంది.

# వర్సిటీలు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి: గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను ఉన్నత విద్య, పరిశోధనలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, ఆయా వర్సిటీల వీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం రైతు వేదికలో ఘనంగా అంగన్వాడి ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే

**పరకాల రూరల్, ఏప్రిల్ 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలం నాగారం సెక్టార్ పరిధిలోని నాగారం రైతు వేదిక ప్రాంగణంలో అంగన్వాడి ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డేతో పాటు 8వ జాతీయ పోషణ పక్షం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల ఆర్డీఓ నారాయణ, నాగారం సర్పంచ్ ఎరుకొండ రమాదేవి, లక్ష్మీపురం సర్పంచ్ పల్లెబోయిన గీతా రాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సేవల ప్రాముఖ్యతపై అధికారులు వివరించారు. తల్లి-శిశు ఆరోగ్యం, 6 సంవత్సరాల లోపు పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి కోసం అంగన్వాడి కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన ప్రీ స్కూల్ విద్య అందిస్తూ, ప్రతి నెల అభివృద్ధిని పరిశీలిస్తూ నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ స్థాయిలలో అక్షరాలు, అంకెల పరిచయం కల్పిస్తున్నట్లు నాగారం సెక్టార్ సూపర్వైజర్ రాణి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్లు తయారు చేసిన విద్యా ఆట వస్తువులతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయగా, చిన్నారులకు పోషకాహార వంటల ప్రదర్శనను కూడా నిర్వహించారు. ప్రీ స్కూల్ పూర్తి చేసిన చిన్నారులకు సర్టిఫికెట్లు పరకాల ఆర్డీఓ చేతుల మీదుగా అందజేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 3 నుండి 5 సంవత్సరాల పిల్లలకు సంవత్సరానికి మూడు జతల యూనిఫామ్‌లను అందజేస్తుండగా, ఈ సందర్భంగా 40 మంది చిన్నారులకు యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. అలాగే 3 సంవత్సరాల చిన్నారులకు హాజరైన ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీఓ నారాయణ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు పునాదులుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. చిన్నారుల విశ్రాంతి కోసం నాగారం సెక్టార్‌లోని 26 అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన చాపలను విరాళంగా అందజేశారు. ఐసీడీఎస్ ద్వారా అందించే సేవలను ప్రజలు వినియోగించుకోవాలని, 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా మహిళా సాధికారత మిషన్ జిల్లా కోఆర్డినేటర్ కళ్యాణి, స్వర్ణలత, మానస, రాకెట్ లెర్నిం గ్ ఎన్జీఓ ప్రతినిధి రెజ్వానా, నాగారం పంచాయతీ సెక్రటరీ కిరణ్, ఉపసర్పంచ్ రజనీకర్, వార్డు సభ్యులు, మహిళా సమాఖ్య సభ్యులు, ALMSC కమిటీ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు, తల్లిదండ్రులు మరియు సుమారు 50 మంది చిన్నారులు పాల్గొన్నారు.





# కూలిన ప్రభుత్వ కుట్రలు హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం: మల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్

**ములుగు జిల్లా మల్లంపల్లి మండల ప్రతినిధి ఏప్రిల్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** పీసీ ఘోష్ కమిటీ కాళేశ్వరం ప్రాజెక్టుపై సమర్పించిన నివేదిక ఆధారంగా తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు మాజీ మంత్రి హరీష్ రావుపై ఎలాంటి చర్యలు చేపట్టవద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ పార్టీ తరపున స్వాగతిస్తున్నామని మల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్‌పై కక్షపూరిత రాజకీయాలతో కాళేశ్వరం ప్రాజెక్టును "కూలేశ్వరం"గా ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. కానీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా అవి న్యాయస్థానాల ముందు నిలబడలేవని, దానికి నిదర్శనమే పీసీ ఘోష్ నివేదిక హైకోర్టులో నిలబడకపోవడమని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ ఏర్పడితే నీళ్లు రావు, కరెంటు రాదని అసెంబ్లీలో అవహేళన చేసినప్పటికీ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి బీడువారిన నేలను సస్యశ్యామలం చేసి రైతులకు 24 గంటల కరెంటు అందించిన మహనీయుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాల ద్వారా రైతులను ఆదుకున్న నాయకుడు కేసీఆర్‌పై బురద చల్లే ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు.



కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ వద్ద రెండు పిల్లర్లు కూలిపోయినా, గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం మరమ్మత్తులు చేయకపోయినా రైతులకు నీరు అందుతూనే ఉందని తెలిపారు. రైతులపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం వెంటనే మరమ్మత్తులు చేపట్టేదని, కానీ కేసీఆర్‌ను బదనం చేయడానికే కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ బూచిగా చూపించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. రైతాంగ ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలు ఎంత చేసినా అవి కోర్టుల్లో నిలబడకపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ఇది ప్రజాపాలన కాకుండా ప్రజలను వంచించే ప్రభుత్వమని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడానికి ఇవే సంకేతాలుగా కనిపిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కుట్రపూరిత చర్యలు మానుకుని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చీదర సంతోష్ డిమాండ్ చేశారు.

# రైతులను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం

**సండ్ర వెంకట వీరయ్య విమర్శలు**

**ఖమ్మంలో మహా ధర్నాకు పిలుపు**

**వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలంటూ డిమాండ్**



**కల్లూరు, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండలం పుల్లయ్య బంజర గ్రామంలో నిర్వహించిన రైతు ధర్నాలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏప్రిల్ 2న కొనుగోళ్లు ప్రారంభించాలని జీఓ జారీ చేసినప్పటికీ, అమలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో కొబ్బరికాయ కొట్టి, సంచులకు బోట్లు పెట్టి వదిలేశారని, కానీ వాస్తవంగా కొనుగోళ్లు జరగడం లేదని అన్నారు. జిల్లాలో 2 లక్షల ఎకరాల్లో వరి, మరో 2 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు సాగు చేసినప్పటికీ రైతులకు సరైన మార్కెట్ సౌకర్యం లేదని తెలిపారు. కల్లూరు మండలంలో 70 శాతం, సత్తుపల్లి మండలంలో 90 శాతం రైతులు పచ్చి వడ్లు మిల్లులకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మిల్లుల కేటాయింపు లేకపోవడం, కొనుగోలు కేంద్రాలు పనిచేయకపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని పేర్కొన్నారు. మద్దతు ధర కంటే క్వింటాకు రూ.500 వరకు తక్కువకు వరి, మొక్కజొన్నకు క్వింటాకు రూ.1000 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్నకు ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. 300 కేంద్రాలు ప్రారంభించామని చెప్పినా, మూడు కేంద్రాల్లో కూడా సరైన కొనుగోళ్లు జరగడం లేదని విమర్శించారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముందుగానే సమీక్షలు నిర్వహించి కొనుగోళ్లు సజావుగా జరిగేవని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. రైతు భరోసా, రైతు బీమా, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రేపు ఉదయం 9 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ ముందు మహా ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటిస్తూ, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వెంటనే కొనుగోళ్లు ప్రారంభించి, బోనస్, రైతు భరోసా చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రాజకీయ జోక్యాన్ని నిలిపివేసి, అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, లక్కినేని రఘు, మండల యువ నాయకులు మున్సిపాలిటీ 18 వ వార్డ్ కౌన్సిలర్ పెదకంటి రామకృష్ణ, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, మున్సిపాలిటీ కౌన్సిలర్ ఇస్మాయిల్, సర్పంచులు, మాజీ సర్పంచ్లు, నాయకులు సయ్యద్ ఇంతియాజ్, రైతులు పాల్గొన్నారు.



# బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్,ఏప్రిల్ 23 (పీసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన విద్యార్థుల యొక్క తల్లి దండ్రులకు తెలియజేయునది ఏమనగా, సంచాలకులు, గిరిజన సంక్షేమశాఖ తెలంగాణ ప్రభుత్వం వారు 2026-27 విద్యాసంవత్సరమునకు గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం క్రింద 3వ, 5వ, మరియు 8వ తరగతి యందు ప్రవేశమునకు ఉత్తర్వులు జారి చేసినారు కావున, జిల్లాలోని గిరిజనులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని ప్రాజెక్ట్ అధికారి, ఐ.టి.డి.ఎ ఏటూరునాగారం నేడు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి విద్యార్థిని తల్లి తండ్రుల సంవత్సర ఆదాయం రూరల్ వారికి రూ.1,50,000/- అర్బన్ వారికి రూ. 2,00,000/- లోపు ఉండవలెనని విద్యార్థులకు లాటరీ పద్ధతిన డ్రా తీయబడునని ధరఖాస్తు ఫారములు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యలయం, ఐడిఓసి కార్యాలయము, మహబూబాబాద్ జిల్లా నందు తేది: 23.04.2026 నుండి చివరి తేది: 29.04.2026 సాయంత్రం 5.00 లోపు దరఖాస్తులు తీసుకొని పూర్తి చేసిన అప్లికేషన్ లు అదే ఆఫీసు లో తేది 07.05.2026 సాయంత్రం 5.00 లోపు సమర్పించ వలేనని అట్టి దరఖాస్తులను పరిశీలించి డ్రా తీయబడునని మొత్తం సీట్లు (122) లో 3వ తరగతికి 50%, 5వ తరగతికి 25%, 8వ తరగతికి 25%, చొప్పున కేటాయించబడునని మొత్తం సీట్లలో 33% బాలికలకు కేటాయించబడునని ఒక కుటుంబంనుండి ఒక్కరు మాత్రమే ఈ స్కీం క్రింద అర్హులని బాలికలకు ఈ నిబంధన వర్తించదని అన్నారు. ఇందుకు గాను తప్పనిసరిగా సంబంధిత తాసిల్దారు చే మీసేవ ద్వారా కులము, నివాస ధ్రువీకరణ పత్రము మరియు ఆదాయం ధ్రువీకరణ పత్రము తేది 01.04.2026 తరువాత మీసేవ ద్వారా తీసుకున్నవి అవసరమని, ప్రస్తుతము చదువుతున్న పాఠశాల నుండి బోనఫైడ్ సర్టిఫికెట్. ఆధార్ కార్డ్ జతచేయాలని అన్నారు.

# ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి: మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొర్రిరాజు యాదవ్



**మల్లంపల్లి మండల ప్రతినిధి ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మండల యూత్ అధ్యక్షుడు మొర్రిరాజు యాదవ్ స్పందించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు వారి ప్రధాన డిమాండ్లను నెరవేర్చకపోవడం బాధాకరమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కొన్ని డిపోలలో ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీ సేవలను ప్రైవేటీకరిస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత రెండు రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేపట్టడంతో ప్రజా రవాణా ఎక్కడికక్కడ నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని ప్రైవేట్ వాహనదారులు అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని చెప్పారు. అనుభవం లేని డ్రైవర్లతో బస్సులు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ప్రభుత్వానికి మంచి పేరు రావడంలో ఆర్టీసీ కీలక పాత్ర పోషిస్తోందని గుర్తుచేశారు. కాబట్టి ఆర్టీసీలో ఉన్న ఖాళీలను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేసి, కార్మికుల సమస్యలను పరిష్కరించి ప్రజా రవాణాను మరింత మెరుగుపరచాలని ఈ సందర్భంగా మొర్రిరాజు యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కవ్వంపల్లి....



**తిమ్మాపూర్,ఏప్రిల్23(పీసీడబ్ల్యూన్యూస్):** తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఐకేపీ, హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ధాన్యం అమ్మకాల విషయంలో రైతుల కష్టనష్టాలను తొలగించడమే కాకుండా వారికి మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం విరివిగా ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. రైతులు నాణ్యతాప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించాలని, దళారుల చేతిలో మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో మల్హోత్ర, ఏపీవో శ్రీవాణి,తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎలుక రాజు, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది అశోక్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, మామిడి అనిల్, నోముల అనిల్, ఎండీ రజాక్, బొంగోని రాజుతోపాటు మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో శీలం బ్రహ్మారెడ్డి

**సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తానని జిల్లా కార్యదర్శి హామీ**



**కల్లూరు, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరంలోని సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో కొత్తగా నియమితులైన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. జిల్లాలో పార్టీ కార్యకలాపాలను గ్రామ స్థాయి వరకు విస్తరించి, కేడర్‌ను చైతన్యవంతం చేయడం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు ఇజ్జగాని శ్రీలత కూడా సమావేశంలో పాల్గొని పార్టీ అభివృద్ధిపై తన అభిప్రాయాలను వెల్లడించారు. రాబోయే కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహిస్తూ పార్టీని మరింత బలపర్చాలని నాయకులు నిర్ణయించారు.

## భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్





**కురవి ఏప్రిల్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్.వారికి ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రసాదాలు స్వీకరించారు. పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు కురవి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బాధవత్ లక్ష్మి రాజు నాయక్, మాజీ ఎంపీపీ గుగులోత్ పద్మా రవికుమార్,బొడ శ్రీను,బాధే నాగయ్య,వీరన్న,భాస్కర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు అండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం-

**ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం**

**- జూబ్లీ నగర్,ఫకీర్ పేట్ వద్ద కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ రూరల్,ఏప్రిల్(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతులకు ఎల్లప్పుడూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పండించిన ధాన్యం అమ్ముకోవడానికి గతంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్,ఫకీర్ పేట్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభి రైతులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అనేక ఇబ్బందులు పెట్టారని తప్ప,తాలు పేరు మీద అనేక ఇబ్బందులు పెట్టారని నరేందర్ రెడ్డి అన్నారు. రైతును రాజును చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గత ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పుల ఖజానా అప్పజెప్పినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుకు అండగా నిలవడం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు.ఎపిఎం రామ్మోహన్, సిసి లు కృష్ణ,అశోక్,పిఏసిఎస్ సిఇఓ రమేష్,సర్పంచులు సుద్దాల కమలాకర్, బొద్దుల విజయ లక్ష్మి లక్ష్మణ్,వివో సునీత తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం

**మోహన్స్ హాస్పిటల్ సేవలకు శ్రీకారం**

**తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందిస్తామని డాక్టర్ మోహన్ హామీ**



**కల్లూరు, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం పరిధిలో మెయిన్ సెంటర్ నందు నూతనంగా ప్రారంభమైన మోహన్స్ హాస్పిటల్ యాజమాన్యం, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ మోహన్, డాక్టర్ నునావత్ గోపి, డాక్టర్ రవిచంద్ర చౌదరి పాల్గొన్నారు.సన్మాన కార్యక్రమంలో డాక్టర్ మోహన్ మాట్లాడుతూ, కల్లూరు ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. పేదలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల చికిత్సలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అత్యవసర సేవలు, సాధారణ వైద్యం, ల్యాబ్ సదుపాయాలు వంటి సేవలను సమగ్రంగా అందిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్ ను శాలువాలతో సత్కరించారు. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంలో మోహన్స్ హాస్పిటల్ కీలక పాత్ర పోషించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కల్లూరులో ఆరోగ్య రంగ అభివృద్ధికి మరో ముందడుగు అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి అప్పిరెడ్డి పలువురు పాల్గొన్నారు

## ఫస్ట్ ర్యాంకులు సాధించిన అక్కాచెల్లెల్లు

**• సాయి నిహారిక, సిశిర ప్రతిభకు అభినందనలు • నర్సరీ నుంచే అగ్రస్థానం...!! • ప్రతి తరగతిలోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్న సోదరీమణులు**



**ఉప్పల్, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ గీతాంజలి కాన్సెప్ట్ స్కూల్‌లో చదువుతున్న అక్కాచెల్లెల్లు ఇడపాక సాయి నిహారిక (4వ తరగతి), ఇడపాక సిశిర (2వ తరగతి) తమ ప్రతిభతో ఫస్ట్ ర్యాంకులు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందారు. నర్సరీ తరగతుల నుంచే ప్రతి క్లాస్‌లోనూ ఫస్ట్ ర్యాంకులు సాధిస్తూ వస్తుండటం గర్వకారణమని స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి రెడ్డి తెలిపారు.**ప్రిన్సిపాల్ అభినందనలు....!** విద్యలో ఈ ఇద్దరు విద్యార్థినులు చూపిస్తున్న కృషి, క్రమశిక్షణ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రిన్సిపాల్ శ్రీదేవి రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.**టీచర్లు, తల్లిదండ్రుల ప్రశంసలు...!** విద్యలోనే కాకుండా ప్రవర్తనలో కూడా సాయి నిహారిక, సిశిర ఉత్తమంగా నిలుస్తున్నారని ఉపాధ్యాయులు అభినందించారు. పిల్లల విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రొద్దుటూరు గౌరీ శంకర్

**• ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా జరుగుతున్న సందర్భం • వైశాఖ శుక్లపక్ష దశమి నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమే ఈ వేడుకలను నిర్వహిస్తుంది.**



**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పొద్దుటూరు గౌరీ శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రతి సంవత్సరం వైశాఖ శుక్లపక్ష దశమి నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమే వేడుకలను నిర్వహిస్తుంది. ఈ ఏడాదిఏప్రిల్ 26 రాష్ట్ర పండుగ జయంతి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వేడుకలు అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీ వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆర్యవైశ్యుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## స్వర్గీయ కమర్తపు బతకమ్మకి ఘన నివాళులు ప్రముఖుల సంతాపం







**ఖమ్మం ,ప్రతినిధి ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కమర్తపు మురళి గారి తల్లిగారైన స్వర్గీయ కమర్తపు బతకమ్మ దశదిన (పెద్దకర్మ) కార్యక్రమం గురువారం ఖమ్మంలోని ఒయాసిస్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, బంధువులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు ప్రముఖులు హాజరై ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, డాక్టర్ కూరపాటి ప్రదీప్, నల్లమల వెంకటేశ్వర్లు, ఎన్ఆర్ఐ ఎక్స్ ప్రెసిడెంట్ మేదరమెట్ల స్వరూప రాణి, సరస్వతి తదితరులు పాల్గొని బతకమ్మ గారి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు.అలాగే రఘునాథపాలెం మండలం హర్యాతండా గ్రామ ఉపసర్పంచ్ శ్రీను నాయక్, బానోతు రమేష్, మాలోత్ ప్రసాదరావు (ఫీల్డ్ అసిస్టెంట్), భూక్యా సర్దార్ లాల్, బానోత్ కృష్ణ (5వ వార్డు), వాంకుడోతు శివలాల్ (3వ వార్డు మెంబర్), అజిమిరా వెంకయ్య తదితరులు హాజరై పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఆకుల గాంధీ, కూరపాటి ప్రదీప్, వెంకటేశ్వర్లు, స్వరూప రాణి, శ్రీను నాయక్ తదితరులు దివంగత బతకమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## రాష్ట్రస్థాయి చదరంగం క్రీడా పోటీలకు ఎంపికైన జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్23(పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి అమర్చంద్ కళ్యాణమండపం లో ఈనెల 22న నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ 7 మరియు అండర్ 11 చదరంగం పోటీలలో కరీంనగర్ చెందిన జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారులు అండర్ 7 బాలికల విభాగంలో ఎం సాన్విత, కే అద్వైత, ఎన్ సాన్విత, బాలుర విభాగంలో శ్రీ హన్సిత్, కే శ్రేయాన్స్, ఏ శ్రేయన్స్, అండర్ 11 బాలికల విభాగంలో ఎస్ నేహిత, జి తన్వి, లక్ష్మీ నందిని, అండర్ 11 బాలుర విభాగంలో ఎన్ అశ్విన్, జటిన్ సిద్ధార్థ, సహర్ష్, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను గురువారం జ్యోతి నగర్ లోని జీనియస్ చెస్ అకాడమీలో వ్యవస్థాపక అధ్యక్షులు కంకటి కనకయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్, జీనియస్ చెస్ అకాడమీ కో డైరెక్టర్ కంకటి సుజన్ కుమార్, కరీంనగర్ డిస్ట్రిక్ట్ డెమొక్రటిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు అకాడమీ కోచ్ లు అభిరామ్, రేవిక్, స్వాతి, శ్రీనిజ, చదరంగం క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శివ స్వామీజీ

**• 25న పటేల్ నగర్ సరస్వతి విద్యానికేతన్ వద్ద హిందూ సమ్మేళనం**



**హైదరాబాద్ ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ( ఆర్ఎస్ఎస్) శతాబ్ది వేడుకల సందర్భంగా ఈనెల 25న అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ సరస్వతి విద్యానికేతన్ వద్ద హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సమ్మేళనం అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళీధర్ రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి శశిధర్ రావులు వెల్లడించారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ఈ హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. హిందూ సమ్మేళన పోస్టర్ ను శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు శ్రీ శ్రీ శివ స్వామీజీ ఆవిష్కరించినట్లు వారు తెలిపారు. ఈ హిందూ సమ్మేళనంలో ప్రతి హిందువు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని అన్ని బస్తీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు.హిందూ సమ్మేళనం నూతన కార్యవర్గం ఏర్పాటు, హిందూ సమ్మేళనం పటేల్ నగర్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి తెలిపారు.సలహాదారులుగా సరస్వతి విద్యానికేతన్ పూర్వ ఉపాధ్యాయుడు జేపీ చారి, ప్రధాన కార్యదర్శిగా మురళీధర్ రాజ్ , కార్యనిర్వాహక కార్యదర్శిగా శశిధర్ రావు, అనిల్, ఉపాధ్యక్షులుగా భువనగిరి శ్రీనివాస్, నరసింహ. సంయుక్త కార్యదర్శులుగా స్వప్న, స్వాతి, సాయి, శ్రీను నాయక్, నాగరాజు, ధరం, ఎన్నిక అయ్యారు, కార్యవర్గ సభ్యులుగా మహేందర్, , సురేష్, విజయ్, పెంటాచారి, యశ్వంత్, వెంకట్, నరేష్,, శ్రీనివాస్ యాదవ్ , లవంగం ఆంజనేయులు, అజయ్ తదితరులు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

## రైతుల లబ్ధికే కొనుగోలు కేంద్రాలు: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...





**గన్నేరువరం,ఏప్రిల్23(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతులకు ప్రయోజనం చేకూర్చడమే కొనుగోలు కేంద్రాల ప్రధానోద్దేశమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం గన్నేరువరం మండలం గుండ్లపల్లి, గుండ్లపల్లి ఎక్స్ రోడ్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్,హాకా, మెప్మాల ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వరి,మొక్కజొన్నలు,పొద్దుతిరుగుడు గింజలను ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, ప్రైవేటు వ్యాపారులు,దళారులకు అమ్మి మోసపోవద్దని ఆయన రైతులను కోరారు. గతంలో కన్నా ఇప్పుడు ప్రభుత్వం మద్దతు ధరను పెంచినందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో గుండ్లపల్లి సర్పంచ్ కాల్వ పద్మ-కొమురయ్య, గుండ్లపల్లి క్రాస్ రోడ్ సర్పంచ్ చింతల ఉమారాణి-అనిల్ కుమార్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, జిల్లా సహకార కేంద్రబ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, డీఆర్డీవో శ్రీధర్, డీఎస్వో నర్సింహారావు, డీఎం రజనీకాంత్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఐకేపీ డీపీఎం ప్రవీణ్ కుమార్, వేణు, ఉప సర్పంచులు వి.లక్ష్మారెడ్డి, వి.సత్యనారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు సునీల్, జె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.**గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే హాజరు** గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలో పార్టీ సీనియర్ కార్యకర్త బొల్లి శంకరయ్య దంపతులు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోగా, గురువారం జరిగిన గృహప్రవేశ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

## మైనర్ బాలిక మృతికి కారణమైన వ్యక్తి అరెస్ట్: కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్




**కురవి ఏప్రిల్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలంలో మైనర్ బాలిక మృతికి కారణమైన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినట్లు కురవి ఎస్సై గండ్రాతి సతిష్ తెలిపారు. కురవి ఎస్సై గండ్రాతి సతిష్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 14 వ తేదీన ఒక మైనర్ బాలిక గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి అనంతరం చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, ఆమె 18 తేదీన చికిత్స పొందుతూ మృతి చెందింది. మరణానికి ముందు ఇచ్చిన వాంగ్మూలంలో బానోత్ కిరణ్ అనే వ్యక్తి కారణమని బాలిక పేర్కొనడంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు బాలికకు బంధువే అయినప్పటికీ, మారుపేర్లతో ఇంస్టాగ్రామ్ ఐడి ద్వారా పరిచయం పెంచుకుని తను మల్లా రెడ్డి కాలేజీ విద్యార్థి అని నమ్మించి ప్రేమ పేరుతో ఆమెను వంచించినట్లు తేలింది కానీ ఇప్పటికే వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్న విషయం దాచిపెట్టినట్లు నిందితుడు వరుసకు అన్న అవుతాడు అని తెలుసుకున్న తరువాత బాలిక నిందితుడు ని దూరం పెట్టేందుకు ప్రయత్నించగా, నిందితుడు తన దగ్గర ఉన్న కాల్ రికార్డింగ్స్ బయటపెడతానని, పరువు తీస్తానని బెదిరించిగా ఒత్తిడిని తట్టుకోలేక బాలిక గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి మృతి చెందినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, నిందితుడు గతంలో కూడా తాను లాయర్ అని చెప్పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి సంబంధించి ఫోక్సో కేసు లో శిక్ష పడ్డ నిందుతుడు కి హై కోర్టు లో బెయిల్ ఇప్పిస్తా అని నిందితుడి తండ్రి నుండి సుమారు 12 లక్షలు రూపాయలు కూడా తీసుకున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కి సంబంధించి గోల్డ్ చైన్ స్నాచింగ్ కేసులో నిందుతుడి ప్రమేయం ఉన్నట్లు తేలినది. ప్రస్తుతం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు, కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు కురవి ఎస్సై గండ్రాతి సతిష్ తెలిపారు.

# 'యశోద'లో గొంతు క్యాన్సర్‌కు అత్యాధునిక చికిత్స

**- హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ప్రదీప్ కారుమంచి**

**- చికిత్స పూర్తయిన 3 నెలల తర్వాత క్యాన్సర్ నుండి పూర్తిగా విముక్తి**

**- మెదడు కణితులు, ప్రొస్టేట్, ఊపిరితిత్తులు, కాలేయం క్యాన్సర్లకు 5 రోజుల్లో క్యాన్సర్ చికిత్స**

**- ఎంఆర్ ఎల్ఐఎన్ఎసితో ప్రపంచ క్యాన్సర్ సంరక్షణలో భారత్ ఒక పెద్ద ముందడుగు**



**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** యశోద హాస్పిటల్ లో గొంతు క్యాన్సర్ తో పాటు ఎటువంటి క్యాన్సర్ కైనా, క్యాన్సర్ ఏ స్టేజీలో ఉన్నా వాటికి అత్యాధునిక చికిత్స అందుబాటులోకి వచ్చిందని, సమాజంలో ఎవరూ భయపడాల్సిన అవసరంలేదని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రదీప్ కారుమంచి అన్నారు. ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ ప్రదీప్ కారుమంచి మాట్లాడుతూ... ఖమ్మం ప్రాంతంకు చెందిన 86 సంవత్సరాల వృద్ధురాలు శ్వాస తీసుకోవడంతో ఇబ్బంది పడుతూ గొంతు నొప్పితో బాధపడుతూ హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించంగా అక్కడ వైద్య బృందం యంఆర్ ఎల్ఐఎన్ఏసి రేడియేషన్ థెరపీలో సరికొత్తదైన పరికరంతో అరుదైన శస్త్ర చికిత్స అందించామని తెలిపారు. ఆమె గొంతులో ఒక పెద్ద కణితి శ్వాస మార్గానికి అడ్డుగా ఉన్నట్లు గుర్తించారు. ఆమెకు అత్యవసరంగా ట్రాకియోస్టమీ (శ్వాసనాళికను తెరవడం) చేశారు. తదుపరి పరీక్షలలో హైపోఫారింజియల్ క్యాన్సర్ స్వరపేటికకు (లారింక్స్) వ్యాపించి, అడ్డంకిని కలిగిస్తున్నట్లు తేలిందన్నారు. అంతటి వృద్ధాప్యం, బలహీనమైన ఆరోగ్య పరిస్థితిలో, ఉపశమన చికిత్స మాత్రమే చేయగలమని, నయం చేయడం కష్టమని భావించారు. సాధారణ పద్ధతిలో చికిత్స చేయడం సవాలుతో కూడుకున్నదన్నారు. మొదట ఆమెను ఐసియులో స్థిరీకరించి, క్యాన్సర్ ను నిర్ధారించడానికి పిఈటిసిటి స్కాన్, బయాప్సీతో నెమ్మదిగా పరీక్షించామన్నారు. ఆమె వయస్సు, ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, రేడియేషన్ థెరపీ ఒక్కటే మార్గం కావడంతో తరువాత దాని కొంచెం సైడ్ కి తరలించారన్నారు. ఆమెకు కొద్ది రోజుల్లోనే హైపోఫ్రాక్షనేటెడ్ రేడియోథెరపీతో చికిత్స అందించారు. ఆమె క్రమంగా తీవ్ర అనారోగ్యం నుండి కోలుకుని మళ్లీ నడవడం ప్రారంభించారన్నారు. చికిత్స పూర్తయిన 3 నెలల తర్వాత చేసిన ఫాల్ అప్లో ఆమె క్యాన్సర్ నుండి పూర్తిగా విముక్తి పొందారని అన్నారు. మెదడు కణితులు, ప్రొస్టేట్, ఊపిరితిత్తులు, కాలేయం క్యాన్సర్ల వంటి వాటికి 5 రోజుల్లో క్యాన్సర్ చికిత్స ను అందించనున్నట్లు తెలిపారు. ఆసుపత్రి సందర్శనలను తగ్గించడం, రోగి ఒత్తిడిని తగ్గించడం, దుష్ప్రభావాలు లేవు అన్ని వయసుల వారికి సురక్షితం, 90 ఏళ్ల వయస్సు గల రోగులకు కూడా సురక్షితంగా చికిత్స చేయవచ్చన్నారు. ఎంఆర్ ఎల్ఐఎన్ఎసి తో ప్రపంచ క్యాన్సర్ సంరక్షణలో భారతదేశం ఒక పెద్ద ముందడుగు వేసిందన్నారు. ఈ సాంకేతికత కచ్చితత్వం, భద్రతను మెరుగుపరచడమే కాకుండా, ఒకప్పుడు నయం చేయడం అసాధ్యం అని భావించిన క్యాన్సర్లకు చికిత్స చేయడం ద్వారా రోగులకు ఆశను కూడా ఇస్తుందని డాక్టర్ ప్రదీప్ కారుమంచి అన్నారు. భారతదేశంలో ఎంఆర్ ఎల్ఐఎన్ఏసి కు మార్గదర్శకులుగా నిలవడం, ఆంకాలజీలో ఒక గొప్ప ముందడుగును సూచిస్తుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్ ఇలాపురం, మేనేజర్ శ్రీధర్ రావు, అసిస్టెంట్ మేనేజర్ లు బాలకృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఆర్ఎస్ సంఘీభావం...

# మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మద్దతు



**సత్తుపల్లి, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :**సత్తుపల్లి ఆర్టీసీ బస్ డిపో ఎదుట రెండవ రోజు కొనసాగుతున్న సమ్మెలో ఆర్టీసీ కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సమ్మె స్థలానికి చేరుకుని కార్మికులకు సంఘీభావం తెలిపారు.సమ్మె చేస్తున్న కార్మికులతో మాట్లాడిన సండ్ర వెంకట వీరయ్య వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021 వేతన సవరణలో భాగంగా 30 శాతం ఫిట్‌మెంట్ అమలు చేయాలని కోరారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల రూ. 400 కోట్లను ఆర్టీసీకి కేటాయించాలని, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు అద్దె బస్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని, చర్చల ద్వారా వెంటనే పరిష్కారం చూపాలని సూచించారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ వ్యవస్థ సుభిక్షంగా నడిచిందని, కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అండగా నిలిచిందని గుర్తుచేశారు.ఆర్టీసీ వంటి ప్రజా రవాణా వ్యవస్థ బలపడాలంటే కార్మికుల సంక్షేమం అత్యంత ముఖ్యమని, వారి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తామని కార్మికులు తెలిపారు.

# చెన్నూరులో యంగ్ ఇండియా పాఠశాల యాక్సెస్ రోడ్‌పై స్థల పరిశీలన

**రైతుల సమస్యలపై సబ్ కలెక్టర్ దృష్టి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు**





**కల్లూరు, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :**చెన్నూరు గ్రామంలో ప్రతిపాదిత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు వెళ్లే యాక్సెస్ రోడ్‌పై సబ్-కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తో కలిసి విస్తృత స్థల పరిశీలన నిర్వహించారు. పాఠశాలకు సులభ రవాణా సదుపాయం కల్పించేందుకు అవసరమైన మార్గాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, భూమి పరిస్థితులు, మార్గ విస్తరణకు అవసరమైన అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా అధికారులు ఎర్రబోయినపల్లి గోదాం స్థలాన్ని కూడా పరిశీలించారు. నిల్వ సదుపాయాల విస్తరణకు అనుకూలత, రవాణా సౌలభ్యం వంటి అంశాలను పరిశీలిస్తూ, గోదాం నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలను వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా ఎన్ఎస్పీ పరిధిలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ స్థలాన్ని సందర్శించి, పర్యావరణ పరిరక్షణకు భంగం కలగకుండా సముచిత చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పరిశీలన సందర్భంగా స్థానిక రైతులతో నేరుగా మాట్లాడిన అధికారులు, వారి సమస్యలను, అభిప్రాయాలను శ్రద్ధగా వినిపించారు. ముఖ్యంగా భూసేకరణ, రహదారి నిర్మాణం, సాగు భూములపై ప్రభావం వంటి అంశాలపై రైతులు వ్యక్తం చేసిన ఆందోళనలను గమనించారు. రైతులకు నష్టం కలగకుండా, అభివృద్ధి కార్యక్రమాలు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.సంబంధిత శాఖల అధికారులకు పనులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. ప్రజల అవసరాలు, అభివృద్ధి లక్ష్యాలు రెండింటినీ దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనతో చెన్నూరు ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి కొత్త ఊపిరి లభించనున్నట్లు స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు, ఎర్రబోయనపల్లి గ్రామ సర్పంచ్ పోట్రూ శ్రీనివాసరావు, ఆర్ఐ, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

- **జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి**
- **జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**
- **సమాజ అభివృద్ధికి భగీరథ మహర్షి చూపిన మార్గం ఆదర్శం**
- **బిసి అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**




**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి పేర్కొన్నారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నందు శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశోక్, సోమ శ్రీనివాసరావు, వేముల యాకయ్య, పెద్ది శ్రీనివాస్, ఎన్. బాలకృష్ణ, బి. విజయ్ కుమార్, అనిశెట్టి లక్ష్మీనారాయణ, టి. రంగనాథ స్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి మాట్లాడుతూ... శ్రీ భగీరథ మహర్షి విశిష్టతను కొనియాడారు. సమాజ అభివృద్ధి కోసం వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత జయంతికి రాష్ట్ర పండుగ హోదా కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల

**కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద సంబరాలు చేసుకున్న వైశ్య సోదరులు..**

**ఆర్యవైశ్యుల చిరకాల వాంఛను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్వహించింది**

**- సిరిపురం మనోజ్ కుమార్,**

**కంకణాల అనిల్ కుమార్**

**అన్ని కులాల, మతాల పండుగలను గౌరవించడం కాంగ్రెస్ పార్టీ విధానం**

**- వైద్యుల అంజన్ కుమార్**






**కరీంనగర్ టౌన్ ఎప్రిల్ 23(పిసి డబ్ల్యూ న్యూస్):** ఏటా "వైశాఖ శుక్ల పక్ష దశమి" రోజున శ్రీ వాసవి మాత జయంతిని అధికారిక రాష్ట్ర పండుగగా జరపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం http://G.O.Ms.No.67 జారీ చేయడంతో పాటు ఏప్రిల్ 26న అన్ని జిల్లాల్లో ఘనంగా వేడుకలు జరపాలని ఇచ్చిన పిలుపుతో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత ఆదేశాల మేరకు నగరంలోని టవర్ సర్కిల్ వద్ద కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు సిరిపురం మనోజ్ కుమార్, కంకణాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేయడంతోపాటు వ్యాపారులకు మిఠాయిలు తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కన్న కృష్ణ, కంకణాల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఏటా వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అధికారికంగా వాసవి మాత జయంతి వేడుకలు నిర్వహిస్తారని ఈ సంవత్సరం ఏప్రిల్ 26, 2026న రాష్ట్ర పండుగగా జరుపుకుంటామనిముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేయడం ఆనందం కలిగించిందని, ఆర్య వైశ్య సోదరుల చిరకాల వాంఛను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేర్చింది. అన్ని కులాలు, మతాల పండుగలను గౌరవించడం కాంగ్రెస్ పార్టీ విధానం. వాసవి మాత ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కన్న కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కటకం వెంకట రమణ, నార్ల కార్తీక్, ముక్క భాస్కర్, ఎలగందుల మునీందర్, పోకల లక్ష్మీనారాయణ, చందా లక్ష్మీనారాయణ, పైడా రవి, దేవి శెట్టి రమేష్, మడుపు మోహన్, కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి, సరిళ్ళ ప్రసాద్, బడిశెట్టి భూమయ్య, చిట్టిమల్ల శ్రీనివాస్, వైశ్య సోదరులు, తాటి పెల్లి సతీష్ బాబు, అక్కినపల్లి నాగరాజు, ఏవీఎం మధు,భూపతి శ్రీనివాస్, బొల్లం సంతోష్, గజ్జల వెంకటేష్, అందే శంకర్, కోటి, పాల్గొన్నారు.

# దళితరత్న అవార్డు గ్రహీత కుక్కల రామకృష్ణను అభినందించిన మంత్రి తుమ్మల

**- టిఎంహెచ్చి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మలను కలిసిన దళిత అవార్డు గ్రహీత కుక్కల రామకృష్ణ**





**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల దళితరత్న అవార్డు అందుకున్న ఖమ్మం నగర టిఎంహెచ్చి నగర అధ్యక్షులు కుక్కల రామకృష్ణ(ఆర్కె) రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వారి క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ కొరిపెల్లి శ్రీనివాస్ మంత్రి తుమ్మలకు దళితరత్న అవార్డు గ్రహీత కుక్కల రామకృష్ణ సామాజిక సేవలను మంత్రి కి వివరించారు. ఈ నెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్రభారతిలో రామకృష్ణకు దళితరత్న అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల దళిత రత్నఅవార్డు గ్రహీత కుక్కల రామకృష్ణ ను అభినందిస్తూ శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... ఎస్సీ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలకు నిరంతర కృషి చేస్తున్నారన్నారు. డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహీతలు ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా నగర కార్యదర్శి పగిడిముక్కల విజయకుమార్, బహుజన యుద్ధనౌక పమ్మి రవికుమార్, కాంపాటి ఉపేందర్, ఇనగంటి శ్రీను, ఆదూరి బాలకృష్ణ, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**- సమ్మెను విరమింపజేయండి: సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్)** : ఆర్టీసి కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019లో ఆర్టీసి కార్మికులు 52 రోజులు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేశారని ఇప్పుడు అవే సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్నారన్నారు. అప్పుడు సమ్మెకు కాంగ్రెస్ మద్దతునిచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను మేము అధికారంలోకి రాగానే చేపడతామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దానిని పక్కదారి పట్టించే ప్రయత్నం ఎందుకు చేస్తుందన్నారు. ప్రభుత్వ తీరుపట్ల కార్మికులు మనోవేదనకు గురై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చారని ఇందుకు వరంగల్ జిల్లా నర్సంపేట బస్టాండ్ ఎదుట ఆర్టీసి డ్రైవర్ నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడమే ఇందుకు నిదర్శనమన్నారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఆర్టీసి కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. లేని పక్షంలో కార్మికులతో పాటు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# మొట్లపల్లిలో వైభవంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

**• భరతనాట్యంలో అలరించిన దుర్గం అమ్ములు**

**• చిన్నారి దుర్గం అమ్ములుకు సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి**

**మొగుళ్లపల్లి , ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్)** : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు బుధవారం రాత్రి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్న సరిత నేతృత్వంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మొగుళ్ళపల్లి ఎంఈఓ లింగాల కుమారస్వామి, మొట్లపల్లి గ్రామ సర్పంచ్ నరహరి వెంకటరెడ్డిలు హాజరయ్యారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్-త్రివేణి దంపతుల కుమార్తె దుర్గం అమ్ములు ఆ పాఠశాలలో



ఐదవ తరగతి విద్యనభ్యసిస్తుంది. ఈ క్రమంలో బుధవారం రాత్రి జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో చిన్నారి దుర్గం అమ్ములు భరతనాట్యంలో అలరించి..పలువురిని మంత్రముగ్ధులను చేసి..గ్రామస్తుల ప్రశంసలను అందుకుంది. అనంతరం వార్షికోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ నరహరి వెంకటరెడ్డి దుర్గం అమ్ములుకు భరతనాట్యం నేర్పిన మాస్టర్ ఇస్మాయిల్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా..మొట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను నేర్పుతూ..పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు వస్తున్న ఉపాధ్యాయ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తూ..వారిని క్రీడలలో, విద్యలో ఉన్నతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయడం పాఠశాల ఉపాధ్యాయ బృందం యొక్క గొప్పతనానికి నిదర్శనమన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే..వాటిని పరిష్కరించేందుకు తాను ముందుంటానని ఈ సందర్భంగా వారికి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆళ్ల ముత్యంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, దేవాలయ చైర్మన్ గూడూరి రఘుపతి రెడ్డి, పాఠశాల పీఏపీసీ చైర్మన్ లు దుర్గం కావ్య, మిరుపూరి స్వరూప, మహిళా సంఘం సీఏలు బాలకృష్ణ, రాజు, గ్రామపంచాయతీ పాలకవర్గం, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# “పుస్తకాన్ని మించిన గొప్ప గురువులు లేరు”





**పరకాల,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్)** : వరల్డ్ బుక్ డే సందర్భంగా పరకాల పట్టణంలో హైటెక్ కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో విశేష కార్యక్రమం నిర్వహించారు.తమకు విద్యాబుద్ధులు, నైతిక విలువలు నేర్పిన గురువులు కీ.శే. సురేష్ బాబు మరియు కీ.శే. ఎం.ఏ. హఖీం ల స్మారకార్థం, సంస్థ నిర్వాహకులు కేశబోయిన అజయ్ మరియు బండి ప్రవీణ్ పరకాల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాధారణ జ్ఞానం (GK) పుస్తకాలు మరియు భగవద్గీత పుస్తకాలను అందజేసి, చదువుపై ఆసక్తి పెంపొందించుకోవాలని, మంచి విలువలు అలవర్చుకోవాలని ప్రోత్సహించారు.విద్యార్థుల అభివృద్ధికి పుస్తకాలు కీలకమని, సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అపారమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్రల కోటలు బద్ధలు

**- హైకోర్టు తీర్పుతో కేసీఆర్ పవిత్రుడు**

**- అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణకు జీవనాధారం**

**- తెలంగాణ చరిత్రలో కెసిఆర్ పేరు చిరస్మరణీయం: ఎమ్మెల్సీ తాతా మధుసూదన్**


**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్)** : హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ కుట్రల కోటలు బద్ధలయ్యాయని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. తెలంగాణ సాధకుడు, అపర భగీరథుడు కేసీఆర్ ని రాజకీయంగా ఎదుర్కోలేక, అబద్ధపు విచారణ కమిషన్లతో బద్నాం చేయాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి న్యాయస్థానం సాక్షిగా గట్టి చెంపదెబ్బ తగిలిందని తాతా మధుసూదన్ ఘాటుగా విమర్శించారు. ఖమ్మం తెలంగాణ భవన్ లో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ వైఫల్యాలను, రేవంత్ రెడ్డి కుట్రలను ఎండగట్టారు. ఈ సందర్భంగా తాతా మధు మాట్లాడుతూ... “తెలంగాణ అంటేనే ఒక పోరాటం. ఆంధ్రా పాలకుల అణచివేతలో, ఆత్మగౌరవం కోల్పోయి బతుకుతున్న తెలంగాణ సమాజానికి ‘జై తెలంగాణ‘ అనే నినాదంతో ప్రాణం పోసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. ప్రతి తెలంగాణ బిడ్డ గుండెల్లో ఉద్యమ సెగను రగిలించి, ఢిల్లీ పీఠాన్ని కదిలించి స్వరాష్ట్రాన్ని సాధించిన చరిత్ర ఆయనదేనన్నారు. కేసీఆర్ ఒక వ్యక్తి కాదు తెలంగాణ పునర్నిర్మాణానికి పునాది అన్నారు.“గత 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో ఫ్లోరోసిస్ రక్కసి వల్ల వేల మంది జీవితాలు ఛిదికిపోయాయి. కాళ్ళు వంకరపోయి, యవ్వనంలోనే ముసలివారిగా మారి, పెళ్లిళ్లు కూడా కాక నరకం అనుభవించిన పరిస్థితిని అందరూ చూశారన్నారు. ఆనాడు ‘గాడిద పండ్లు తోమిన‘ కాంగ్రెస్ నేతలు నేడు ప్రాజెక్టులపై మాట్లాడుతుంటే సిగ్గుగా ఉందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా నీరు



అందించి, ఫ్లోరోసిస్ ను తరిమికొట్టి తెలంగాణ ఆడబిడ్డల కళ్ళల్లో ఆనందం చూసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు?“**ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం** : ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరంను కేవలం మూడేళ్లలో పూర్తిచేసి, పచ్చని పంటలతో తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. మేడిగడ్డలో పిల్లర్లలో కేవలం రెండు పిల్లర్లు కుంగితే, దానిని సాకుగా చూపి ‘కూలేశ్వరం‘ అంటూ విషప్రచారం చేశారన్నారు. నీటిని నిల్వ చేసే తెలివి లేక, మేడిగడ్డ గేట్లు ఎత్తి నీటిని సముద్రం పాలు చేసి, ఇవాళ నీటి కరువు తెచ్చిన ద్రోహి రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పుడు నిపుణుల కమిటీలే చెబుతున్నాయి.. కాళేశ్వరం లేకపోతే తెలంగాణకు గతే లేదని!““జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ అయినా, జస్టిస్ ఘోష్ కమిషన్ అయినా.. కేవలం కేసీఆర్ ని, హరీష్ రావు ని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా ఏర్పాటు చేశారన్నారు. 1952 విచారణ చట్టంలోని సెక్షన్ 8 ప్రకారం కనీసం నోటీసులు ఇవ్వకుండా, నిందితుల పక్షం వినకుండా ఏకపక్షంగా నివేదికలు సిద్ధంచేయడం ఏంటని న్యాయస్థానం ప్రశ్నించిందన్నారు. రాజకీయ లబ్ధి కోసం మాజీ న్యాయమూర్తులను సైతం పావులుగా వాడుకుంటున్న రేవంత్ రెడ్డి తీరుకు హైకోర్టు తీర్పు ఒక గుణపాఠం అన్నారు.““రైతును రాజును చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా ఇచ్చి వ్యవసాయాన్ని పండుగ చేశారు. కానీ నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు కావస్తున్నా రైతులకు దిక్కులేకుండా పోయిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పేరుకుపోయింది, బస్తాల్లేవు, లారీల్లేవు, చివరకు రైతుల చేతికి డబ్బులు వచ్చే పరిస్థితి లేదన్నారు. రైతాంగాన్ని నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం త్వరలోనే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు““ఉద్యమ సమయంలో తెలంగాణ బిడ్డలపై తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం దురదృష్టకరం అన్నారు. ఈయనకు పాలన కంటే బూతులు మాట్లాడటం, పక్క రాష్ట్రాల పాలకులతో చీకటి ఒప్పందాలు చేసుకోవడంపైనే ఎక్కువ ఆసక్తి అన్నారు. కేసీఆర్ సూర్యుడి లాంటి వారు, ఆయనపై ఉమ్మేయాలని చూస్తే అది మొహం మీదనే పడుతుందన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ పేరు శాశ్వతం అన్నారు.“బుధవారం హైకోర్టు తీర్పును బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా కమిటీ మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందన్నారు. కుట్రలు, కుతంత్రాలు ఎన్ని చేసినా అంతిమంగా ధర్మమే గెలుస్తుందన్నారు. తెలంగాణను కాపాడగలిగే ఏకైక శక్తి కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ రాజకీయ వేధింపులపై ప్రజల్లోకి వెళ్లి నిజాలతో నిలదీస్తాం అన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, జిల్లా మైనార్టీ నాయకులను తాజుద్దీన్, ముత్యాల వెంకటప్పారావు, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, ఈదుల రాజేష్, బెల్లంకొండ గోపి, నాయకులు మహమ్మద్ రఫీ, కృష్ణ ప్రసాద్, పోలెపొంగు వెంకట్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లి మండలంలో ఆటో బోల్తా

**• ఒకరి మృతి - ఇద్దరికీ గాయాలు**




**మొగుళ్లపల్లి , ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్)** : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో తీవ్ర విషాదం నెలకొంది. సైదాపూర్ మండలం సోమారం గ్రామానికి చెందిన కోల సాన్విక-అనిల్ దంపతుల కుమార్తె సాత్విక మండలంలోని కొరికిశాల గ్రామంలో గల కస్తూర్బా గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తుంది. ప్రస్తుతం ప్రభుత్వం వేసవి సెలవులను ప్రకటించడంతో..గురువారం అమ్మాయిని ఇంటికి తీసుకెళ్లేందుకు సొంత ఆటోపై దగ్గరి బంధువైన ఎదురుకొల్ల స్వప్నతో కస్తూర్బా గురుకుల పాఠశాలకు చేరుకున్నారు. కాగా కస్తూర్బా గురుకుల పాఠశాల నుండి ఇంటికి తిరుగు ప్రయాణంలో పర్లపల్లి, పెద్దకొమటిపల్లి గ్రామాల మధ్యన ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో కోల సాన్విక (24) అక్కడికక్కడే మృతి చెందింది. కోల అనిల్ తీవ్ర గాయాల పాలయ్యాడు. కోల సాత్విక, ముదురుకోళ్ల స్వప్నలు స్వల్ప గాయాల పాలయ్యారు. అక్కడున్న స్థానికులు వెంటనే 108కి కాల్ చేయగా..చికిత్స నిమిత్తం వారిని జమ్మికుంటలోని ప్రభుత్వ ఆసుపత్రికి, మెరుగైన వైద్యం కోసం హుజురాబాద్ లోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. కాల్ చేయగానే వెంటనే స్పందించిన 108 సిబ్బంది శీలపాక రాజు, సత్యంలను ప్రజలు, అధికారులు అభినందించారు.

# స్నేహబంధాలకు సాక్ష్యంగా రమణారెడ్డి కుమార్తె వివాహ వేడుక

**- సంఘ ఐక్యతకు నిదర్శనం**

**- తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్**

**- గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం నాయకుల సమక్షంలో ఆశీర్వాదాలు**

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్)** : స్నేహబంధాలకు సాక్ష్యంగా రమణారెడ్డి కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగిందని, ఇది సంఘ ఐక్యతకు నిదర్శనమని తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ అన్నారు. ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామంలో మిట్టపల్లి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు, తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం తల్లాడ మండలం కార్యవర్గ సభ్యుడు రమణారెడ్డి కుమార్తె వివాహం గురువారం ఘనంగా, ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ వేడుకకు సంఘానికి చెందిన రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించడం విశేషం.ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్,



జిల్లా అధ్యక్షులు మరి నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు చాపలమడుగు నాగేశ్వరరావు, జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు తుప్పతి శ్రీనివాసరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు శీలం బాలకృష్ణారెడ్డి, తల్లాడ మండల అధ్యక్షులు షేక్ సైదా, కల్లూరు మండల అధ్యక్షులు ఆర్.వి.బి. చారి, మండల కార్యవర్గ సభ్యుడు రేపాకుల మనోజ్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు. వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు, సభ్యులు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి జీవితంలో ఆనందం, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ వైద్యుల మధ్య ఉన్న అనుబంధం కుటుంబ బంధాలను మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం స్నేహపూర్వకత, పరస్పర గౌరవం, సంఘ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. గ్రామీణ వైద్యుల సమాజంలో ఇలాంటి ఆత్మీయ సమావేశాలు పరస్పర సహకారం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య సాగి, మానవీయ విలువలకు ప్రతిబింబంగా నిలిచింది.

# నాలుగు జిల్లాల చెత్తతో హుజురాబాద్ భవిష్యత్తును బొంద పెడతారా..?

**- డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ఆరోగ్యాలపై, పర్యావరణం పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం...**

**- ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలి కానీ సమస్యలు సృష్టించకూడదు...**

**- బిజెపి శాసనమండలి సభ్యులు అంజి రెడ్డి.**





**హుజూరాబాద్,ఏప్రిల్23(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ రూరల్ మండలం సిర్సపల్లి శివారులో దాదాపు 125 ఎకరాలలో నాలుగు జిల్లాలకు సంబంధించిన చెత్తను ఇక్కడ డంపింగ్ చేయడానికి యార్డు ఏర్పాటు చేస్తే , చుట్టుపక్క గ్రామాలు, హుజురాబాద్ ప్రజలకు, ఈ ప్రాంత భవిష్యత్తుకు తీవ్ర ప్రమాదం వాటిల్లుతుందని, ప్రభుత్వం నాలుగు జిల్లాల చెత్తతో ఇక్కడ డంపింగ్ యార్డును ఏర్పాటు చేసి హుజురాబాద్ భవిష్యత్తును బొంద పెడతారా అని బిజెపి శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. గురువారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ బిజెపి నేతలతో కలిసి ఎమ్మెల్సీ అంజిరెడ్డి డంపింగ్ యార్డ్ స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరికాదని, ప్రజల అభీష్టానికి అనుగుణంగా పనిచేయాల్సిన ప్రభుత్వం తమకు తోచినట్టు వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. నాలుగు జిల్లాల చెత్తను తీసుకొచ్చి ఒక్క ప్రాంతంలో వేస్తే ఇక్కడి ప్రజల పరిస్థితి ఏంటి.? వాళ్లు ఎలా జీవిస్తారు..? వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతుల పరిస్థితి ఏంటి..? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు విషయంలో మొండిగా నిర్ణయం తీసుకొని ఇక్కడి ప్రాంతంలో యార్డ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం భావ్యం కాదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ, కీడు, హాని తలపెట్టే కార్యక్రమాలు చేపట్టవద్దన్నారు. ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ ప్రాంత ప్రజలను బాధ పెడుతుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం సమస్యలను సృష్టించడం సరికాదన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామనే ప్రకటన, నిర్ణయంతో హుజురాబాద్ ప్రాంతంలో నెల రోజులుగా గందరగోళ పరిస్థితులు వచ్చాయన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వద్దని నెల రోజులుగా ప్రజలు ఆందోళలు నిరసన కార్యక్రమాలు, రిలే నిరాహార దీక్షలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా మొండి వైఖరి తోనే ఉండడం సరికాదన్నారు. ప్రజలంతా ఒక్కటై, అన్ని పార్టీలు,అన్ని సంఘాలు ఒక్కటై జేఏసీగా ఏర్పడి ముక్తకంఠంతో నినదించిన ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా మొండి వైఖరిని మార్చుకొని ,డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన చేయాలన్నారు. విత్తన కేంద్రంగా ఉన్న ఈ హుజురాబాద్ ఏరియాలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ఏంటి? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుజురాబాద్ పట్టణ, మండల అధ్యక్షులు, తుర్పాటి రాజు, పారిపెల్లి కొండాల్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఇళ్ళంతకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, కౌన్సిలర్స్,మొలుగురి సుమలత, పంజాల మనోజ్ దామర అనూష తూర్పాటి లక్ష్మీ దుర్గ కొండ ప్రశాంతి కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్ బిజెపి సీనియర్ నాయకులు పైల్ల వెంకట్ రెడ్డి గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్,నరాల రాజశకర్ తిప్పబతిని రాజు, యాంశాని శశిధర్, సబ్బని రమేష్, అనురాగ్, మంచికట్ల మురళీ, పడారి సుమన్, గంట సంపత్, కొలిపాక వెంకటేష్, ఇనుగొండ తిరుపతిరెడ్డి, వెంకట్రావు, బైరెడి సంపత్ రెడ్డి, సహదేవ్ క్యాస వెంకటేష్,ఎర్ర శ్రీదర్,నల్ల అజయ్,పద్దం విజయ్, నగేష్,నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు వహించాలి

- **నేటి నుండి పాఠశాలలకు సెలవులు ప్రకటించారు**
- **మీ పిల్లల పట్ల మీరే జాగ్రత్తలు వహించాలి గ్రామ సర్పంచ్ వి. కవిత బాలకృష్ణ**




**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్23(పీసీడబ్ల్యూ న్యూస్):** పాఠశాలలకు ఎప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్న వేసవి సెలవు దినములు రానే వచ్చాయి. ప్రభుత్వం అన్ని పాఠశాలకు నేటి నుండి వేసవి సెలవులుగా ప్రకటించారు. తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వేసవిలో ఆరు బయట తిరగకుండా చెరువులు ,వాగులు, అంటూ ఈతకు వెళ్ళటం ప్రమాదకరమైన తెలిసినప్పటికీ కూడా తల్లిదండ్రుల మాట వినకుండా నలుగురు విద్యార్థులు కలిసి సరదా కోసం బయటికి వెళుతుంటారు అలా కాకుండా పిల్లలు ఎటు పోయారు అనేది తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. పిల్లల పట్ల తల్లిదండ్రులే శ్రద్ధ తీసుకోవాలని మహబూబా జిల్లా తొర్రూర్ మండలంలోని గుర్తుర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వి కవిత బాలకృష్ణ పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లల పట్ల కూడా జాగ్రత్తలు వహించాలని ఆధార్ కార్డు పట్టుకొని వారి తోచిన ప్రదేశాలు చూడటం బంధువుల ఇంటికి వెళ్ళటం చేస్తూ ఉంటారు అలా కాకుండా పిల్లలు ఎటు పోయారు అనేది ఆరా తీస్తూ సాయంత్రం వరకు ఇల్లు చేరే విధంగా తల్లిదండ్రులు వారి పట్ల తగిన శ్రద్ధ వహించాలని సాయంత్రం వరకు రానిపక్షంలో కంగారు పడకుండా ఎటు వెళ్లారు అనేది ఆరా తీసుకోవటం మంచిది అని అన్నారు. మగ పిల్లలైనా ఆడపిల్లలైన ఎటు వెళ్లిన తల్లిదండ్రులకు చెప్పి వెళ్లే విధంగా చూసుకోవాలని వేసవి సెలవు అయిపోయేంతవరకు వారి పట్ల తగిన జాగ్రత్తలు తల్లిదండ్రులుగా తీసుకోవడం మీదే బాధ్యత అని అన్నారు.ఇక ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా పిల్లలు మధ్యాహ్నం బయటికి వెళ్లకుండా, అలాగే ఈత కోసం బావులు, చెరువుల వద్దకు వెళ్లకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచనఇట్లుగ్రామ సర్పంచ్ శ్రీ విసంపల్లి కవిత బాలకృష్ణ గుర్తురు గ్రామపంచాయతీ

# చిలుకోయలపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సీరోల్, ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిలుకోయలపాడు గ్రామంలో రైతులకు ఊరట కలిగించే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంటను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకు అమ్ముకునే అవకాశం కల్పించడమే ఈ కేంద్రాల లక్ష్యమని తెలిపారు. మధ్యవర్తుల బాధలు లేకుండా నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి వారికి న్యాయమైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న మాట్లాడుతూ గ్రామంలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో రైతులకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో రైతులు తమ ధాన్యాన్ని సులభంగా అమ్ముకునే వీలున్నదని, ఇది వారి సమయం మరియు ఖర్చును ఆదా చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల తహసిల్దార్ పున్నం చందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బోద రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీను, గ్రామ రైతులు, అధికారులు, కొనుగోలు కేంద్ర కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్రం ప్రారంభం సందర్భంగా రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పిసిడబ్ల్యూ న్యూస్ కథనానికి స్పందన

**- ఎండ తీవ్రతకు ఇబ్బంది పడుతున్న ఉపాధి హామీ కూలీలు.**






**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత వారం రోజుల క్రితం ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి రక్షణ లేకుండా వడదెబ్బలని కూలీలు పనిచేయడం ఫోటో పేరుతో గంటసేపు ఎండలో నిలబెట్టడం సరైంది కాదని అలాగే కూలీలకు సరైన త్రాగు నీరు లేక అల్లాడుతున్న విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన పీసీడబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర స్వామి. కథనం వెలబడిన మరుసటి రోజు ఏఈ ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రాంతానికి వచ్చి పరిశీలించి వెళ్లారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని గుర్తుర్ గ్రామపంచాయతీలో పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలు పడుతున్న ఇబ్బందులను చూసి గ్రామ సర్పంచ్ వి కవిత బాలకృష్ణ గురువారం గుర్తురు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులలో పాల్గొన్న శ్రామికులకు ఎండాకాలం తీవ్రతను మరియు వారిని వడదెబ్బ నుంచి రక్షించడానికి గ్రామ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను శ్రామికులకు పంచడం జరిగింది .ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మరియు వైద్యురాలు రూప వేసవి కాలంలో ఆరోగ్యం దృష్ట్యా తీసుకోవలసిన సూచనలను వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్తురు గ్రామ సర్పంచ్ విసంపల్లి కవిత బాలకృష్ణ తోపాటు నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు హెల్త్ సెంటర్ వైద్యురాలు రూప , గ్రామ శాఖ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ నాయకులు మరియు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమ్మె పేరుతో వృధాగా తిరుగుతున్న బస్సులు?


**- అవుట్సోర్సింగ్ డ్రైవర్లతో అద్దె బస్సులను వృధాగా తిప్పటం ఆర్టీసీ జేఏసీ తలపెట్టిన సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ఇలా చేస్తున్నారని పరిశీలకులు కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు?**



**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు బంద్ పిలుపు రెండవ రోజుకు చేరింది. మొదటి రోజు సంపూర్ణ బంద్ కాగా రెండవ రోజు మాత్రం ప్రైవేటు అద్దె బస్సులు ఔట్సోర్సింగ్ డ్రైవర్లతో బస్సులను వివిధ ప్రాంతాలకు నడిపిస్తూ ఉన్నారు ఆర్టీసీ అధికారులు. కొన్ని రూట్లో వెళ్లే బస్సులలో కండక్టర్ లేకపోవడంతో స్త్రీలతోపాటు పురుషులకు కూడా ఫ్రీ టికెట్ అన్నట్టుగా ప్రయాణిస్తూ ఉన్నారు. తొర్రూరు ఆర్టీసీ బస్టాండ్ నుండి మహబూబాబాద్ కి వెళ్లే బస్సులు అలాగే మహబూబాబాద్ నుండి తొర్రూర్ కు వస్తున్న బస్సు లలో ప్రయాణికులు మాత్రం ఉచితంగానే ప్రయాణం చేస్తున్నామని అంటున్నారు. తొర్రూర్ బస్టాండ్ లో బస్సు వద్ద కండక్టర్ టికెట్లు ఇచ్చి అనంతరం బస్సు ఎక్కకుండా వెళ్ళిపోతున్నారని అలాగే మహబూబాబాద్ లో కూడా ఇలానే చేస్తున్నారని మధ్యలో ఏ స్టేజి వద్ద కూడా ఫ్రీగానే ప్రయాణికులను తీసుకుంటూ బస్సులో నడిపిస్తున్నారని సమ్మె కారణంగా మహిళలతోపాటు పురుషులకు కూడా టికెట్ లేకుండా ప్రయాణం చేసే అవకాశం కలిగిందని కొందరు ప్రయాణికులు భావిస్తున్నారు . ఆర్టీసీ బస్సులు సమ్మె కారణంగా ఔట్సోర్సింగ్ డ్రైవర్లతో కండక్టర్ లేకుండా నడిపించి డీజిల్ కూడా డబ్బులు రాకుండా వృధాగా రోడ్లపై బస్సులు తిప్పుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు? ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఆర్టీసీ జేఏసీతో చర్చలు జరిపి త్వరగా ఆర్టీసీ బస్సులు నడిపే విధంగా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు?.

# వడదెబ్బపై అవగాహన సదస్సు





**సిరివెళ్ళ ఏప్రిల్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక మండల కేంద్రంలోని స్థానిక ఆసుపత్రి నందు ఈనెల 23వ తేదీన డాక్టర్ ఆంజనేయులు నాయక్ ఆరోగ్య సిబ్బందికి వడదెబ్బపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ ఎండకు తిరగడం వలన శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే వ్యవస్థ సరిగా పనిచేయక పోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత అమాంతం పెరిగి పోతుందని సాధారణంగా పెద్దవారిలో గాలి సరిగా ఆడని ప్రదేశాల్లో నివాసం ఉండే వారిలో ఎక్కువగా ఎండలో తిరిగే వారిని ప్రభావితం చేస్తుందని తెలిపారు .వేసవికాలంలో పెరిగే ఉష్ణోగ్రత వల్ల శరీరం ఎదుర్కొనే ప్రధాన ఆరోగ్య సమస్య వడదెబ్బ మరియు డిహైడ్రేషన్ అని తెలిపారు. దీని గురించి పూర్తి అవగాహ న కలిగి ఉండడం వల్ల ప్రాణాపాయము నుండి రక్షించుకోవచ్చని తెలిపారు. సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే వడదెబ్బ ప్రాణాంతకం కావచ్చు అని తెలిపారు. శరీర ఉష్ణోగ్రత 104 నుండి 106 డిగ్రీల వరకు పెరిగితే వడదెబ్బకు గురైనట్లు గుర్తిస్తామని తెలిపారు జ్వరము వాంతులు విరోచనాలు తల తిరగటం నీరు శాతం లోపించి డిహైడ్రేషన్ కావడం మరియు శ్వాస వేగంగా ఉండడం హార్ట్ రేటు పెరగడం తీవ్రంగాచెమట పట్టడం అలసట, మూత్రము పచ్చగా రావడం ఉంటుంద న్నారు. 3 నుండి నాలుగు లీటర్ల నీరు కచ్చితంగా తీసుకోవాలని కొబ్బరినీళ్లు మజ్జిగ మరియు ఎలక్ట్రోలైట్స్ తీసుకోవాలని తెలిపారు వడదెబ్బ నుండి రక్షణ కొరకు మధ్యాహ్నం 11 నుండి 4 గంటల వరకు ఎండలో బయట తిరగరాదని ,దాహం వేయకపోయినా చాలా నీరు త్రాగాలని మజ్జిగ కొబ్బరి నీళ్లు శ్రేష్టమని బయటికి వెళ్లినప్పు డు టోపీ రుమాలు లాంటివి ధరించాలని ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలలు తెరిచే వరకు మరియు వృద్ధులు గర్భవతులు బాలింతలు ఎండ తీవ్రత ఉన్నప్పుడు బయటకు పోరాదని తెలిపారు. వేసవికాలంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని డీహైడ్రేషన్ ను అరికడుతుందని శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుందని తెలిపారు. ఇది సురక్షిత మైనదనీ పిల్లలనుండి వృద్ధుల వరకు ఎవరైనా వాడవచ్చు అని తెలిపారు.సిబ్బంది గృహ సందర్శన సమయంలో ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలని తెలిపారు. సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి పిహెచ్ఎన్ సరస్వతి సూపర్వైజర్ రవి కిషోర్ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామాయణంలో రావణ, కుబేర యుద్ధం

## భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్న దర్శకుడు




బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా రూపుదిద్దుకుంటున్న అత్యంత భారీ బ్జడెట్ చిత్రం 'రామాయణం' గురించి ఒక సంచలన వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రామాయణం కథ అనగానే శ్రీరాముడి బాల్యం లేదా జననంతో మొదలవుతుందని మనందరికీ తెలుసు, కానీ ఈ చిత్రంలో దర్శకుడు నితీష్ తివారీ సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణుడిగా నటిస్తున్న కన్నడ సూపర్ స్టార్ యష్ పవర్‌ఫుల్ ఎంట్రీతో, రావణ-కుబేర యుద్ధంతో ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. తన సోదరుడైన కుబేరుడిపై దాడి చేసి, స్వర్ణ లంకను మరియు పుష్పక విమానాన్ని రావణుడు స్వాధీనం చేసుకునే ఘట్టాన్ని అత్యంత భారీ స్థాయిలో వెండితెరపై చూపించబోతున్నట్లు సమాచారం. భారతీయ సినీ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా సుమారు 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రత్యేక స్క్రీనింగ్‌లో ప్రదర్శించిన 20 నిమిషాల ఫుటేజీ చూసిన విశ్లేషకులు, ముఖ్యంగా లంకా నగరం మరియు రావణుడి యుద్ధ సన్నివేశాల్లోని ఘట్టాలు హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. రావణుడి శక్తిని, ప్రతాపాన్ని చూపే ఈ విజువల్ స్పెక్టాకిల్ మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

------


# ఎమ్మెస్ రాజు

## దర్శకత్వంలో 'అగధ'... మరో కీలక పాత్ర పరిచయం

ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎమ్మెస్ రాజు డైరెక్షన్ లో పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోన్న మిస్టికల్ డివైన్ థ్రిల్లర్ 'అగధ'. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేశారు. ఇందులో 'సింహ' అనే ముఖ్య పాత్రలో నటుడు శ్రవణ్ రెడ్డి నటిస్తుండగా, ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది.

ఈ పోస్టర్‌లో శ్రవణ్ రెడ్డి చీకటి నడుమ చేతిలో కాగడా పట్టుకుని ఇంటెన్స్ లుక్‌తో కనిపిస్తున్నారు. అతని చుట్టూ ఉన్న వాతావరణం, చూపుల్లోని తీవ్రత చూస్తుంటే.. రహస్యాన్ని ఛేదించే ప్రమాదకరమైన ప్రయాణంలో ఉన్న వ్యక్తిగా అతని పాత్ర ఉండబోతుందని స్పష్టమవుతోంది. గతంలో ఎమ్మెస్ రాజు తన 'డర్టీ హరి' చిత్రంతో శ్రవణ్ రెడ్డిని తెలుగు తెరకు పరిచయం చేసిన సంగతి తెలిసిందే.

శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ పతాకంపై కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్న ఈ చిత్రంలో 'మహాదేవి' పాత్రలో కామాక్షి భాస్కర్ల నటిస్తున్నారు. ఇప్పటికే ఆమె పాత్రకు సంబంధించిన లుక్‌కు మంచి స్పందన వచ్చింది. 85 రోజుల షూటింగ్, భారీ సెట్ వర్క్, 45 నిమిషాల నిడివి గల వీఎఫ్ఎక్స్‌తో 'అగధ' ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుందని దర్శకుడు ఎమ్మెస్ రాజు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది.






# వరుస ఫ్లాప్‌లతో శ్రీలీల డిసప్పాయింట్

కన్నడ సినిమాలతో కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటోంది. ప్రారంభంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని టాప్ హీరోయిన్ రేసులోకి వచ్చిన ఆమె ఇప్పుడు మాత్రం వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందడి' సినిమాతో శ్రీలీల టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా? ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. మొదటి సినిమా ఎ÷-లాప్ అయినా కూడా, ఇండస్ట్రీలో ఆమెకు వరుస అవకాశాలు రావడం విశేషం. రవితేజ సరసన నటించిన 'ధమాకా' సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆ విజయంతో ఆమె టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. 'పుష్ప 2'లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లో అవకాశాలు కూడా వచ్చాయి. తమిళంలో చేసిన 'పరాశక్తి' సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇటీవల వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో పవన్ కళ్యాణ్ సరసన నటించినా? సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా పెద్ద విజయాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల తన భవిష్యత్తును బాలీవుడ్ సినిమాపైనే ఆధారపెట్టినట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ సాధిస్తేనే ఆమె మళ్లీ టాప్ రేసులోకి రావచ్చని అంటున్నారు.

# మెక్సికోలో వారణాసి సీన్స్ ప్రదర్శన



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి'కోసం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్తను ఎస్ఎస్ కార్తికేయ పంచుకున్నారు. మెక్సికోలో జరగనున్న ఓ సినీ వేడుకలో ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మెక్సికో వేదికగా ఏప్రిల్ 24 నుంచి 26 వరకు జరగనున్న కామిక్ కాన్ ఎక్స్‌పీరియన్స్‌లో 'వారణాసి'కి సంబంధించిన ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను ప్రదర్శించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్ వీడియోలు, బిహైండ్ ది సీన్స్‌తో పాటు కొన్ని కీలకమైన సన్నివేశాలతో కూడిన గ్లింప్స్‌ను ప్రేక్షకులకు చూపించనున్నారు. ఈ వేడుకకు కార్తికేయ హాజరు కానుండగా.. రాజమౌళి ప్రత్యేక వీడియో సందేశంతో అక్కడి అభిమానులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో విడుదల కానుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్ జరుగుతోంది. అంతర్జాతీయస్థాయిలో భారతీయ సినిమా సత్తాను చాటేలా ఈ సినిమాను రాజమౌళి అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందిస్తున్నారు. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తున్నారు.

# నేను నోరు తెరిస్తే అంతే సంగతులు

## గీతామాధురి యూట్యూబ్ ఇంటర్వ్యూ



తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తన స్వరంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ గాయని గీతా మాధురి మరోసారి వార్తల్లో నిలిచారు. పాటలతోనే కాదు, టీవీ షోలతో, సోషల్ మీడియాలో తన యాక్టివ్‌నెస్‌తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆమె, తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గీతామాధురి ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, అందులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ప్రోమోలో గీతామాధురి మాట్లాడుతూ నేను ఎప్పుడో ఒక రోజు కాఫీ షాప్‌కి వెళ్తాను. ఆ రోజే ఏదో ఒక ప్రేమ జంట అక్కడికి వస్తుంది. నేను వెళ్లినప్పుడే ఎవరో ఒకరు దొరుకుతారు. ఇలా చాలా మంది నాకు కనిపించారు' అంటూ నవ్వుతూ చెప్పారు. అయితే ఈ విషయంపై ఆమె చేసిన మరో కామెంట్ సంచలనం సృష్టించింది.నేను చూసిన వాటి గురించి నోరు తెరిస్తే కాపురాలు కూలిపోతాయి అంటూ గీతామాధురి చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.గీతామాధురి చెప్పిన ఆ జంటలు ఎవరు? వారు టాలీవుడ్‌కు చెందినవారా? లేక ఆమె వ్యక్తిగత పరిచయాల్లో ఉన్నవారా? అనే విషయంపై నెటిజన్లు చర్చలు మొదలుపెట్టారు. అయితే ఈ అంశంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే పూర్తి ఎపిసోడ్ విడుదలయ్యే వరకు వేచి చూడాల్సిందే. ఇక గీతామాధురి కెరీర్ విషయానికి వస్తే? ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మరోవైపు పాటలు, టీవీ షోలతో బిజీగా గడుపుతున్నారు. నందు భార్యగా, ఇద్దరు పిల్లల తల్లిగా కుటుంబాన్ని చూసుకుంటూనే తన కెరీర్‌ను బ్యాలెన్స్ చేసుకుంటున్నారు.

---------



# రాకా మూవీలో దీపికదే కీ రోల్

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా'. భారీస్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమాలో బన్నీకి జోడీగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నటిస్తున్నారు. ఇటీవల ఆమె రెండోసారి తల్లి కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సినిమాపై రూమర్స్ మొదలయ్యాయి. షూటింగ్ ఆలస్యం అవుతుందని.. దీపిక స్థానంలో మరో నటిని తీసుకోనున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిని 'రాకా' టీమ్ ఖండించింది. సినిమాలో దీపిక పాత్ర నిడివి తగ్గించారనే ప్రచారాన్ని కూడా కొట్టేసింది. సినిమాలో ఆమె పాత్ర కీలకమైనదని షూటింగ్ కూడా అనుకున్న షెడ్యూల్స్ ప్రకారమే సాగుతోందని స్పష్టం చేసింది. రూమర్స్‌ను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌లో దీపిక కొన్ని క్రేజీ యాక్షన్ సన్నివేశాల్లోనూ నటించనున్నట్లు తెలుస్తోంది. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ ఆమె ఈ సీక్వెన్స్ చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ఆమెతో పాటు మరికొందరు హీరోయిన్‌లు కూడా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రష్మిక, జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్ పేర్లు కూడా వినిపిస్తున్నప్పటికీ, అధికారికంగా మాత్రం ఇంకా చిత్రబృందం వెల్లడించలేదు. ఇందులో ప్రధాన పాత్రల్లో ఎవరు అతిథి పాత్రల్లో ఎవరనే విషయంపై స్పష్టత రావడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని లుక్ కోసం అల్లు అర్జున్ రోజూ 3, 4 గంటలు సమయం వెచ్చిస్తున్నారని సినీవర్గాలు చెప్పాయి.